పునరావాస సమస్యలు పరిష్కరిస్తాం

- భూత్పూర్‌ను త్వరలోనే ఆర్‌ఆర్ సెంటర్‌గా మారుస్తాం
- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరితో కలిసి ముంపు గ్రామాల్లో పర్యటన

మాట్లాడుతున్న మంత్రి జూపాలి కృష్ణారావు

మక్తల్, జనవరి 3: సంగంబండ ప్రాజెక్టులో ముంపునకు గురైన భూత్పూర్, నేరడగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని.. గ్రామస్తుల ఆకాంక్షను తొందరలోనే నెరవేరుస్తామని.. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరితో కలిసి మక్తల్ మండలంలోని భూత్పూర్ ముంపు గ్రామాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇల్లిల్లు తిరిగి పరిస్థితిని పూర్తిస్థాయిలో గమనించారు. అనంతరం భూత్పూర్ జీపీ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి జూపల్లి మాట్లాడారు. భూత్పూర్ రిజర్వాయర్ నిర్మాణంతో భూత్పూర్ గ్రామానికి రిజర్వాయర్ నుంచి వచ్చే ఊటనీరు ఇండ్లల్లో నిలిచిపోవడాన్ని చూసి చలించిపోయానన్నారు. ప్రజలు దుర్భరస్థితిలో జీవనం సాగిస్తున్నారని.. ఇండ్లల్లో పాములు, తేళ్లు, ఊరి మధ్యలో బావి ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. భూత్పూర్ రిజర్వాయర్ ఏర్పడి 20ఏండ్లు అయినప్పటికీ గ్రామాన్ని ముంపుప్రాంతంగా ప్రకటించకపోవడంతోపాటు, గ్రామ ప్రజలకు ఆర్ ఆర్ సెంటర్ ఏర్పాటు చేయక తీవ్ర ఇబ్బందులు తలెత్తాయని తెలిపారు. ఆర్ ఆర్ సెంటర్ ఏర్పాటు చేసి, గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి 200 గజాలకు తగ్గకుండా ప్లాట్లు ఇచ్చేవిధంగా చర్యలు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని సూచించారు. ఆర్ఆర్ సెంటర్‌కు కావాల్సిన భూ సేకరణ నోటిఫికేషన్ విడుదల చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని పేట అదనపు కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పడిన ఆరునెలల వరకు పనిచేసే సమయం దొరకలేదని, ప్రస్తుతం శక్తివంచన లేకుండా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ఎంతో తపనతో ఉన్నారని.. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేతో సన్నిహితంగా ఉంటారని పేర్కొన్నారు. భూత్పూర్ ప్రజల సమస్యను పరిష్కరించి, భూత్పూర్ గ్రామస్తులకు కొత్త గ్రామం ఏర్పడిన తర్వాతనే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తానని పేర్కొన్నారు. అనంతరం మక్తల్ మండలంలోని సంగంబండ రిజర్వాయర్ పరిశీలించారు. మాగనూరు మండలం నేరడగంలో పర్యటించి సంగెంబండ రిజర్వాయర్‌లో ముంపునకు గురైన ప్రాంతం ఆర్ఆర్ సెంటర్‌గా ఏర్పాటు చేసేందుకు త్వరలోనే చర్యలు చేపట్టి అందరికీ ప్లాట్లు పంపిణీ చేసి ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం నుంచి నిధులను సమకూరుస్తామన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పదవులకు వన్నె రావాలి

పదవుల వల్ల మనకు వన్నె రావడం కాదని.. మన వల్ల పదవులకు వన్నె రావాలని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. మక్తల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే శ్రీహరి అధ్యక్షతన జరిగిన మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కొత్త పాలకవర్గం కరీంనగర్ జిల్లాలోని ముల్కనూర్ మార్కెట్ కమిటీని సందర్శించాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జీఎమ్మార్, మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి, నారాయణపేట డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, పేట నియోజకవర్గ ఇన్‌చార్జి శివకుమార్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వనజ, మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

మార్కెట్ ఆదాయం పెంచాలి

దేవరకద్ర, జనవరి 3: మార్కెట్ కమిటీ ఆదాయం పెంచేలా పాలకవర్గం పని చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం సాయంత్రం దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఈశ్వర వీరప్పయ దేవస్థానం కమిటీ ప్రమాణస్వీకారానికి హాజరై మాట్లాడారు. అనంతరం వ్యవసాయ మార్కుట్ కమిటీ చైర్మన్ కథలప్ప, దేవస్థాన చైర్మన్ నర్సింహారెడ్డి, పాలకవర్గ సభ్యులను మంత్రి, ఎమ్మెల్యే సన్మానించారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే జీఎమ్మార్

దేవరకద్ర, జనవరి 3: ఆటల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని డోకూర్‌లో గ్రామ యువకుల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ప్రేమ్‌కుమార్, సంపత్‌కుమార్ యువకుల స్మారక క్రికెట్ టోర్నీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాల్లో యువత క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయన్నారు. విద్యార్థులు, యువకులు విద్యతోపాటు క్రీడల్లో మంచి నైపుణ్యం సాధించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి, అంజిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, భీంరెడ్డి, రాఘవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

జడ్చర్ల, జనవరి 3: మండలంలోని మాటుబండ తండా పంచాయతీలోని గొల్లోని దొడ్డితండాకు చెందిన ఎన్ఐటీ విద్యార్థిని దీపికకు మాజీ సర్పంచ్ దీపక్‌రాథోడ్ శుక్రవారం రూ.5వేలు ఆర్థికసాయం అందజేశాడు. గొల్లోనిదొడ్డి తండాకు చెందిన రాజు, జయమ్మ కూతురు దీపిక జడ్చర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌వరకు చదువుకున్నది. ఎన్ఐటీలో సీటు సాధించిన దీపికకు పైచదువుల కోసం మాజీ సర్పంచ్ ఆర్థిక సాయాన్ని అందించారు. విద్యార్థిని బాగా చదివి గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని దీపక్‌రాథోడ్ అన్నారు.

PUBLIC NOTICE

This is to inform the general public that **S.Srinivas Yadav,** is owner of Plot No. 39, 40 & 41, Land admeasuring 358.56 Sq.yds. in Survey No. 735/AA & 731/U, situated at Amanagallu Village, Kalwakurthy Mandal, Mahabubnagar District, who acquired the same vide Registered Sale Deed No. 5894/2015, Dated 06-05-2015. The Original link Documents Registered Agreement of Sale cum General Power of Attorney No. 8085/2016 and Registered Deed of Cancellation No. 20925/2019 are Lost.

Whosoever has found the above mentioned Original Documents and whoever has got any claims or rights over the above mentioned property, please Contact; J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from Date of Publication of this Notice.

విద్యాప్రాముఖ్యతను చెప్పిన వీరవనిత

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- ఘనంగా సావిత్రీబాయి ఫూలే జయంతి

రవీంద్రభారతిలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు, జనవరి 3: సావిత్రీబాయి ఫూలే సమాజానికి విద్యా ప్రాముఖ్యతను తెలియజెప్పిన గొప్ప వీర వనిత అని, నిమ్నవర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన గొప్ప మహిళ అని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన సావిత్రీ బాయి ఫూలే జయంతి వేడుకలో మాజీ మంత్రి పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కులమత బేధాలకు అతీతంగా సమాజం కోసం పోరాడారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎంపీ లక్ష్మణ్, మాజీ ఎంపీ హన్మంతరావు, జస్టీస్ ఈశ్వరయ్య, బాలరాజుగౌడ్, గణేశ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త

పాలమూరు, జనవరి 3: సావిత్రీబాయి ఫూలే గొప్ప సామాజిక సంఘ సంస్కర్త, సేవకురాలని మున్సిపల్ మాజీ చైర్మన్ కేసీ నర్సింహులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ వద్ద సావిత్రీ బాయి ఫూలే విగ్రహానికి ఆ మహానీయురాలి జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గణేశ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు శివరాజ్, కౌన్సిలర్లు అనంత్‌రెడ్డి, రామ్‌లక్ష్మణ్, వేదావత్, శ్రీనివాస్‌రెడ్డి, నవకాంత్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణ, గణేశ్, వరద భాస్కర్, జహంగీర్, ఇబ్రహీం, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో..

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 3: జిల్లా కేంద్రంలోని బీసీ సమాజ్ కార్యాలయంలో శుక్రవారం సావిత్రీబాయి ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌సాగర్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్, రజక సంఘం నాయకుడు శ్రీనివాసులు, ప్రేమ్‌సాగర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల మండలంలో..

జడ్చర్ల, జనవరి 3: పట్టణంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, కులసంఘాల నాయకులు ఎంతోమంది కార్యాలయ ఆవరణలో సావిత్రీబాయి ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని అన్ని పాఠశాలల్లో సావిత్రీబాయి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, రఘురాంగౌడ్, శశికిరణ్, మాజీ జడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, నాయకులు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, మురళి, శ్రీనివాస్‌యాదవ్, ఇమ్ము, కరాటే శ్రీను, ఎమ్మార్పీఎస్ జంగయ్య, రమేశ్, వెంకటేశ్, అయూబ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, జనవరి 3: మండలంలోని పాఠశాలల్లో ఎంఈవో ఉషారాణి ఆధ్వర్యంలో సావిత్రీబాయి ఫూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేసిన పూలమాలలు వేసి, ఆమె మహిళలకు చేసిన సేవలను వివరించారు. ఆనాడు సమాజంలో మహిళలపై ఉన్న రుగ్మతలను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవరకద్ర మండలంలో..

దేవరకద్ర, జనవరి 3: మండలంలోని లక్ష్మీపల్లి పాఠశాలలో సావిత్రీబాయి ఫూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల మండలంలో..

మూసాపేట, జనవరి 3: అడ్డాకుల, తిమ్మాయిపల్లితండా తోపాటు ఆయా గ్రామాల పాఠశాలల్లో శుక్రవారం సావిత్రీబాయి ఫూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయ బృందాన్ని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం బాలరాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మాగనూరు మండలంలో..

మాగనూరు, జనవరి 3: టీఎస్ యూటీఎఫ్ మాగనూరు శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం మురళీధర్‌రెడ్డి, మహిళా ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు వేణుగోపాల్, మాగనూరు మండలాధ్యక్షుడు రాఘవేంద్రాచారి, ప్రధాన కార్యదర్శి నగేశ్, ఉపాధ్యాయులు శంకర్, జమ్మన్న, బాబురెడ్డి, మహిళా ఉపాధ్యాయులు విజయలక్ష్మి, స్పందన, అజ్రా ఫాతిమా, రవీంద్రమ్మ ఇందు, రాణి, అనిత, రమా, మహేశ్వరిదేవి, సంజన, శిరీష, అరుణ శశిరేఖ, రోజా తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, జనవరి 3: మండలకేంద్రంతోపాటు పరిసర గ్రామాల్లోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ రవి, హెచ్ఎంలు కుసుమ, మాధవి, జేవీవీపీఎస్ జిల్లా కన్వీనర్ హజమ్మ, అంబేద్కర్ సంఘం నాయకులు నారాయణ, గోపాల్ పాల్గొన్నారు.

మిడ్జిల్ మండలంలో..

మిడ్జిల్ జనవరి 3: మండల కేంద్రంలోని వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ భవనం వద్ద, ప్రభుత్వం, ప్రైవేట్ కార్యాలయాలు, ఉన్నత పాఠశాలల్లో సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వసూల పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టు, నోట్స్‌బుక్స్ గ్రామపెద్దలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో సుధాకార్, ఎంపీడీవో గీతాంజలి, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ మండలంలో..

ధన్వాడ, జనవరి 3 : సావిత్రీబాయి ఫూలే జయంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మరికల్ మండలంలో..

మరికల్, జనవరి 3 : మహిళా తొలి ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి ఫూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పీఈర్‌టీయూ నాయకులు మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఈర్‌టీయూ మండలాధ్యక్షుడు నవీన్‌కుమార్ గౌడ్, ఎంఈవో మనోరంజని, హెచ్ ఎంలు నాగరత్నమ్మ, రాంరెడ్డి, బాలనారాయణ, లక్ష్మయ్య, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

పీఈర్‌టీయూ ఆధ్వర్యంలో..

నారాయణపేట రూరల్, జనవరి 3 : జిల్లా కేంద్రంలోని ఎమ్మార్పీ భవనంలో పీఈర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జనార్ధన్‌రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, జనవరి 3: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలతోపాటు యన్మన్‌గండ్ల ప్రాథమిక పాఠశాల, రుద్రారంలో శుక్రవారం సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో నాగ్యానాయక్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, చంద్రకళ, వాసవి, సౌమ్య పాల్గొన్నారు.

మక్తల్ మండలంలో..

మక్తల్, జనవరి 3: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సావిత్రీ బాయి ఫూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు.

మహ్మదాబాద్, హన్వాడ మండలాల్లో..

మహ్మదాబాద్/హన్వాడ, జనవరి 3: సావిత్రీబాయి ఫూలే గొప్ప సంఘ సంస్కర్త అని మాజీ ఎంపీపీ శాంతి, హన్వాడ మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య పేర్కొన్నారు. మహ్మదాబాద్ కేజీబీవీలో ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మహిళా ఉపాధ్యాయ రాళ్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ మండలంలో..

బాలానగర్, జనవరి 3: స్థానిక జూనియర్ కళాశాలలో హెల్ప్ సంస్థ, బాలానగర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ రమేశ్‌లింగం, అధ్యాపకులు సావిత్రీబాయి ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెల్ప్ సంస్థ నిర్వాహకులు నర్సింహులు, పరమేశ్వరి, రాజుగౌడ్, అధ్యాపకులు శివప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చంద్రకాంత్, వినోద్, అనూరాధ, మీనా, రమ్య పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జడ్చర్లలో నివాళులర్పిస్తున్న నాయకులు

లక్ష్మీపల్లిలో ఉపాధ్యాయురాళ్లను సన్మానిస్తున్న దృశ్యం

మహ్మదాబాద్ కేజీబీవీలో..

హన్వాడలో నివాళులర్పిస్తున్న నాయకులు

అడ్డాకులలో ఉపాధ్యాయురాళ్లను సన్మానిస్తున్న యువకులు

కప్పెటలో సన్మానించిన ఉపాధ్యాయులతో విద్యార్థులు

మాగనూరులో సన్మానిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

మక్తల్ కేజీబీవీలో ఉపాధ్యాయురాళ్లను సన్మానిస్తున్న ఎంఈవో అనిల్‌గౌడ్

తొలితరం ఉద్యమకారిణి సావిత్రీబాయి

- పాలమూరు కలెక్టర్ విజయేందిరబోయి
- సావిత్రీబాయి ఫూలేకు ఘననివాళి
- ఉపాధ్యాయురాళ్లకు సన్మానం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 3: మహిళా విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి సావిత్రీబాయి ఫూలే అని కలెక్టర్ విజయేందిరబోయి కొనియాడారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సావిత్రీ బాయి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులు, సంఘ సంస్కర్త, రచయిత్రి, కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమాస్వరూపిణి సావిత్రీబాయి అని పేర్కొన్నారు.

ఉపాధ్యాయురాళ్లకు సన్మానం

సావిత్రీ బాయి జయంతిని పురస్కరించుకొని విద్యారంగంలో సేవలు అందించిన నలుగురు ఉపాధ్యాయురాళ్లను శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, డీఈవో ప్రవీణ్‌కుమార్, సీఎంవో బాలుయాదవ్, ఏఎంవో శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా గౌరవాన్ని ఇనుమడింపజేయాలి

రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించే అవకాశం మన జిల్లాకు వరించడం గర్వకారణమని కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈనెల 7, 8, 9 తేదీల్లో జడ్చర్లలోని పోలేపల్లి సెజ్‌లోని ఎస్‌బీకేఎం ఇంటర్నేషనల్ పాఠశాలలో రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన పకడ్బందీగా నిర్వహించి జిల్లా గౌరవాన్ని మరింత ఇనుమడింపజేయాలన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటున్నందునా ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న కలెక్టర్, అధికారులు

నేటినుంచి దరఖాస్తుల పరిశీలన

డబుల్ బెడ్రూం ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న వాటిని రెవెన్యూ అధికారులు ఈనెల 4వ తేదీ (శనివారం) నుంచి విచారణ చేయనున్నట్లు కలెక్టర్ విజయేందిరబోయి ప్రకటనలో తెలిపారు. విచారణకు వచ్చిన అధికారులకు దరఖాస్తుదారులు సహకరించాలని పేర్కొన్నారు.

పీయూలో నివాళి

సావిత్రీ బాయి ఫూలేకు పాలమూరు యూనివర్సిటీలోని పీజీ, ఫార్మసీ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పీయూలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

9న డిమాండ్స్ డే నిర్వహించాలి

నారాయణపేట టౌన్, జనవరి 3 : ఈనెల 9వ తేదీన ఆలిండియా డిమాండ్స్ డేగా నిర్వహించాలని ఏఐయూకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ భవనంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం డిమాండ్స్ డేకు సంబంధించిన వాల్ పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఐయూకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాము, రాష్ట్ర సహాయ కార్యదర్శి రాంచందర్, జిల్లా కార్యదర్శి యాదగిరి, రాజన్న, వెంకటయ్య, కొండారెడ్డి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

నారాయణపేట రూరల్, జనవరి 3 : విద్యార్థులు గ్రామీణ స్థాయి నుంచి నోబెల్ బహుమతుల అందుకునే స్థాయికి ఎదగాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల ఆవరణలో జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభించి మాట్లాడారు. శాస్త్రీయ పరిజ్ఞానం ఎంతో అవసరమన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలను ఏర్పాటు చేయడం వల్ల భావిభారత శాస్త్రవేత్తలను తయారు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. 134 వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయగా, 17 ఇన్‌స్పైర్ అవార్డులు పొందాయి. అనంతరం సావిత్రీబాయి ఫూలే, సీవీ రామన్, సరస్వతీ దేవి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, జెడ్పీ డిప్యూటీ సీఈవో జ్యోతి, డీఆర్‌డీఏ పీడీ మొగులప్ప, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, డీసీసీ మాజీ అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాశ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో గోవిందరాజులు

విద్యానిధికి రూ.50వేలు విరాళం



కలెక్టర్‌కు చెక్కును అందజేస్తున్న నరసింహారెడ్డి

పాలమూరు, జనవరి 3: మహబూబ్‌నగర్ విద్యానిధికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి రూ.50వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కలెక్టర్ విజయేందిరబోయికి రూ.50వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మంచి ఆలోచన చేసి విద్యానిధి ఏర్పాటు చేశారని, ఇది ఎంతో గొప్ప కార్యక్రమమని, ప్రతిఒక్కరూ స్పందించి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌యాదవ్ ఉన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి..

మహబూబ్‌నగర్, జనవరి 3: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖాన సమీపంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి తలతెగి పడి దుర్మరణం చెందిన ఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకున్నది. మహబూబ్‌నగర్ టుటౌన్ సీఐ ఎజాజ్ అహ్మద్ కథనం ప్రకారం.. ప్రభుత్వ జనరల్ దవాఖాన నుంచి బస్టాండ్ వెళ్తున్న అంతరాష్ట్ర రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి (45) తన శరీరం నుంచి తల తెగిపడి తీవ్రరక్తపు మడుగులో పడి మృతిచెంది ఉన్నాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా.. వెంటనే ఘటనా స్థలానికి చెరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆచూకీ వివరాలు లేకపోవడంతో మృతదేహాన్ని జనరల్ దవాఖాన మార్చురీకి తరలించారు. పోలీసులు ఈ మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ.. సీసీ కెమ